# సావిత్రిబాయి ఫూలే ఎడ్యుకేషనల్ & ఛారిటబుల్ ట్రస్ట్

రిజిష్టర్డ్ నెం. 15/2009



## ఆంధ్రప్రదేశ్ బాడీ డోనర్స్ అసోసియేషన్


రిజిష్టర్డ్ అడ్రస్ : #1-225, సుసర్ల కోలనీ, బాజీ జంక్షన్, గోపాలపట్నం, విశాఖపట్నం - 27

✆ 0891-2716225, Cell : 9393813648, e-mail : spectsita@yahoo.com


SPECT

## మరణించినా ... జీవించండి!

సృష్టిలోని అన్ని జన్మల్లో కెల్లా మానవజన్మ గొప్పది. మానవశరీర నిర్మాణం ఒక మహాద్భుతం. అటువంటి మానవ శరీరం మరణానంతరం మట్టిలో కలిసిపోవడమో, కాలిబూడిదై వృధాగా పోవలసిందేనా? మనం బ్రతికివుండగా ఏదో ఒకరూపంలో సమాజసేవ చేస్తూనే వుంటాము. మరణం తరువాత కూడా ఈ సమాజానికి ఉపయోగపడేదే ఈ అవయవ, శరీరదానం!

భారతదేశంలో లక్షలాదిమంది నిస్సహాయులు అవయవాల మార్పిడి కోసం ఎదురుచూస్తున్నారు. మరెందరో అంధులు కంటివెలుగు కోసం వేచియున్నారు. వైద్య విద్యనభ్యసించే భావి వైద్యులు తమ పరిశోధనల నిమిత్తం శరీర దాతల కోసం నిరీక్షిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో మరణానంతరం మన శరీరం కాలి బూడిదై, లేదా మట్టిలో కలిసిపోయేకన్నా తోటివారికి జీవితాన్నిచ్చే ఒక మహత్తర అవకాశం మన చేతులలోనే ఉందని గుర్తించిన "సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ & ఛారిటబుల్ ట్రస్ట్" అవయవ, శరీరదాన ఉద్యమానికి నాంది పలికింది.

**మిత్రులారా ! అసలు మనం అవయవ, శరీరదానం ద్వారా సాటివారికి ఏ రకంగా తోడ్పడగలమో ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.**

1. **జీవించి ఉండగా రక్తం, ఒక కిడ్నీ, కాలేయంలో 1/4 భాగం దానం చేయవచ్చును.**
2. **ప్రమాదవశాత్తుగాని, నివారణ కాని వ్యాధివల్ల కాని బ్రెయిన్‌డెడ్ సంభవించినపుడు మన శరీరంలోని కళ్ళు ఇద్దరికి, కిడ్నిలు ఇద్దరికి, కాలేయం ముగ్గురికి, ఫ్రాంకియాసిస్ ఒకరికి, గుండె ఒకరికి, కర్ణభేరి ఇద్దరికి, లంగ్స్ ఇద్దరికి, గాల్‌బ్లేడర్ ఒకరికి, యూరినరీ బ్లేడర్ ఒకరికి, నరాలు, బోన్స్ కూడా ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు ఉపయోగపడగలవని, ఈరకంగా దాదాపు 18 మందికి జీవితాన్ని ప్రసాదించగలమని వైద్యశాస్త్రం చెపుతున్నది. ఈ విధంగా మనం ఒకరిగా చనిపోయి, పదిమందిలో జీవించవచ్చు.**
3. **సహజ మరణం సంభవించినపుడు మన కళ్ళు 6 గంటల లోపు తీసిన యెడల ఇద్దరు అంధులకు చూపును ఇవ్వవచ్చును. తదుపరి మన శరీరం వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడును. తద్వారా భావి వైద్యులకు జ్ఞాన ప్రదాతలం కాగలం.**

ఇవన్నీ చేయాలంటే మనం బ్రతికి వుండగానే కుటుంబ సభ్యులకు తెలిపి **"విల్లు"** వ్రాసి మీకు దగ్గరలో వున్న మెడికల్ కాలేజీకి అందజేయవలెను. తదుపరి మీ ఆశయాన్ని నెరవేర్చే విధంగా మీ కుటుంబ సభ్యులను సమాయత్తం చేయవలెను.

మా ట్రస్టు 2009వ సం॥లో ప్రారంభించిన ఈ సామాజిక ఉద్యమంలో రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది మానవతవాదులు శరీరదానం చేస్తూ ఇప్పటివరకూ 600 మందికిపైగా **"విల్లు"** వ్రాసి ఆయా జిల్లాల మెడికల్ కాలేజిలకు అందజేసినారు. ఒక విశాఖ జిల్లాలోనే 200 మందికి పైగా **"విల్లు"** రిజిష్టర్‌చేసి ఆంధ్రా మెడికల్ కాలేజీకి ఇవ్వడం జరిగింది. 2011 జనవరి 4వ తేదిన విశాఖలో అవయవ, శరీరదాతల ప్రథమ మహాసభను జరిపి **మరణించినా.. జీవించండి!** అనే పుస్తకాన్ని ఆవిష్కరించినాము. ఆంధ్రప్రదేశ్ బాడీ డోనర్స్ అసోసియేషన్ ను స్థాపించి, అన్ని జిల్లాలలోనూ కమిటీలను వేసి ఈ సామాజిక ఉద్యమాన్ని మేము మరింత ముందుకు తీసుకువెళ్తున్నాము.

ఈ విధంగా మన మరణానంతరం కూడా మానవాళికి మహోపకారం ఒనగూరే కృషిలో మన శరీరాలు ఉపయోగపడడం కన్నా మహత్తర సేవ ఏముంటుంది. ఇది మన మరణానంతరం కూడా జీవించి ఉంటే ఒక అపురూప అవకాశమే కదా! తరతరాల మూఢనమ్మకాలను వదిలించుకొని, శాస్త్రీయ అవగాహనతో, మానవతాదృక్పదంతో మీరంతా ఈ సామాజిక ఉద్యమంలో భాగస్వాములుకమ్మని ఆహ్వానిస్తున్నాము. భారతదేశ వ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని విస్తృతపరిచే కృషిలో మీరు భాగస్వాములు కావాలని మనసారా ఆశిస్తూ...

రక్తదానంతో ప్రాణాలను కాపాడండి...
బ్రెయిన్ డెడ్ అయినప్పుడు 'అవయవదానం'తో అభాగ్యులను ఆదుకోండి...
మరణించిన పిదప 'నేత్రదానం'తో అంధులకు చూపునివ్వండి...
చివరిగా 'శరీరదానం'తో వైద్య విద్యార్థుల జ్ఞానసముపార్జనకు సహకరించండి...

మీ

**గూడూరు సీతామహాలక్ష్మి** B.A. B.Ed.

**ఛైర్‌పర్సన్** - సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ & ఛారిటబుల్ ట్రస్టు

**కన్వీనర్** - ఆంధ్రప్రదేశ్ బాడీ డోనర్స్ అసోసియేషన్